## 30వ తేదీ నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈ నెల 30వ తేదీ నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్' పేరుతో నిర్వహించే 2 నెలల కోర్సుకు ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడున్నర గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 79899 03001 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## 28న జరిగే ఎంబీఏ పరీక్షల వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈనెల 28న నిర్వహించనున్న ఎంబీఏ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. యూజీసీ నెట్ పరీక్ష నేపథ్యంలో ఎంబీఏ (డే) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, రెండు, నాలుగో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఎంబీఏ (ఈవినింగ్) అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షను తిరిగి వచ్చే నెల 9వ తేదీన నిర్వహించనున్నామన్నారు. పరీక్ష కేంద్రం సమయంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతల వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## పుస్తకం అందజేత

అమీర్‌పేట్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వీయ రచన 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని సనత్‌నగర్ బీజేపీ జాయింట్ కన్వీనర్ ఆకుల మహేష్ సోమవారం గవర్నర్ అంజేశారు. అధికారం, పదవులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల పక్షాన నిలిచిన దత్తాత్రేయ రాజకీయ జీవితం యువతరానికి స్ఫూర్తి అని ఆకుల మహేష్ అన్నారు.

# సమస్యల పరిష్కారానికి బస్తీ బాట

● ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి, జూన్ 23: ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. రాంనగర్ డివిజన్ న్యూఅచ్చయ్య నగర్ బస్తీలో సోమవారం పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా డివిజన్ల వారీగా బస్తీలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ బస్తీల్లో డ్రైనేజీ, మంచినీటి సమస్య, వీధిలైట్లు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నట్లు తన దృష్టి తీసుకొచ్చారని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ డీఈ గీత, జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ ప్రవీణ, వాటర్ వర్క్స్ డీజీఎం మోహన్‌రాజ్, రాంనగర్ వాటర్ వర్క్స్ మేనేజర్ శివసాయి, శివకుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షుడు టీ.శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, వెల్లంకి ఇంద్రసేనరెడ్డి, కేశవపురం అరుణ్, గోక నవీన్, ప్రవీణ్ ముదిరాజ్, పి.విజయకృష్ణ, జ్ఞానేశ్వర్‌గౌడ్, ఎడ్ల సత్యనారాయణ, టీవీ రాజు, కృపవరం, శ్రీకాంత్‌ముదిరాజ్, స్థానిక బస్తీ కమిటీ అధ్యక్షులు బాబుగౌడ్, శక్తిసింగ్, శ్రీనివాస్, జీవీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

బేగంపేట్, జూన్ 23: క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జులై 9 నుంచి 12వ తేదీ వరకు అమీర్‌పేటలోని మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించే తలసాని యువసేన క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్‌యాదవ్, నామన సంతోష్‌కుమార్, వనం శ్రీనివాస్, సచిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమాన్ నిర్మాణానికి చేయూత



ఎమ్మెల్యే తలసానిని సన్మానించిన హమాలీ బస్తీవాసులు

బన్సీలాల్‌పేట్, జూన్ 23: పద్మారావునగర్‌లోని హమాలీబస్తీలో నల్ల పోచమ్మ, ఉప్పలమ్మ దేవాలయం గేటుపైన కమాన్ నిర్మాణం చేయించాలని కోరడంతో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీవాస్‌యాదవ్ స్పందించారు. తన స్వంత ఖర్చుతో కమాన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. దాంతో సంతోషించిన బస్తీవాసులు ఆయనను ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జీ జీ.పవన్‌కుమార్‌కు కమాన్ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని సూచించారు. బస్తీ కమిటీ సభ్యులు కుషాల్, యాదగిరి, సుభాష్, శ్యామ్, రవి, గురు, వెంకటేష్, హరి, సత్యనారాయణ, దుర్గ, అరుణ, పార్టీ నాయకులు వెంకటేషన్‌రాజు, సుధాకర్‌రెడ్డి, ముక్క శ్రీను, హరి చారి, మహేందర్‌గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం సాయంత్రం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముగ్గురు లబ్ధిదారులకు రూ.53,500 అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు వై.శ్రీనివాస్, ఉమాకాంత్, శ్రీనివాస్, కళ్యాణ్, ప్రవీణ్, హాజీ పాషా, సైపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. – **చిక్కడపల్లి, జూన్ 23:**

## తెలుగు భాష మాండలిక పరిశోధకుడు తిరుమల రామచంద్ర



సభలో మాట్లాడుతున్న కోలేటి దామోదర్ గుప్తా

ముషీరాబాద్, జూన్ 23: తెలుగు భాషలో మాండలిక పద ప్రయోగాల్లో గుణ దోషాలపై సాధికార వ్యాసాలు రాసిన తిరుమల రామచంద్ర మాండలిక భాషా పరిశోధకుడు అని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా రామచంద్ర సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రామచంద్ర ఆంధ్ర పత్రికలో ఎన్నో ప్రయోజనాత్మక వ్యాసాలు రాశారని వివరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జయసూర్య, వడ్లకొండ వెంకటరావు, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్లపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

అమీర్‌పేట్, జూన్ 23: బీఆర్ఎస్ హయాంలోనే దేవాలయాల అభివృద్ధి జరిగిందని అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమార్ పేర్కొన్నారు. అమీర్‌పేట్‌లోని లక్ష్మీదుర్గ సోనాబాయమ్మ దేవాలయం 30వ వార్షికోత్సవ పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పటి సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి మంత్రి తలసాని సహకారంతో సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలు గణనీయ ప్రగతి సాధించాయని తెలిపారు. ప్రత్యేకించి ఆషాఢ బోనాలకు సంబంధించి చిన్న దేవాలయాలకు కూడా ఆర్థిక సహకారం అందించి వేడుకలు ఘనంగా నిర్వహించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు నిరంజన్, గౌలుసుల సత్యనారాయణ, కిట్టు, డప్పు కృష్ణ, బాబురావులతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఎం హనుమంతరావు, వనం శ్రీనివాసరావు, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.



సోనా బాయమ్మ దేవాలయ 30వ వార్షికోత్సవ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమార్

## ఆంగ్ల విభాగంలో శ్రీదేవికి ఓయూ డాక్టరేట్



ప్రొఫెసర్ విజయకు పరిశోధన గ్రంథాన్ని అందజేస్తున్న కె.శ్రీదేవి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ఇంగ్లిష్ విభాగంలో కె.శ్రీదేవి డాక్టరేట్ సాధించారు. విభాగం హెడ్ ప్రొఫెసర్ విజయ పర్యవేక్షణలో 'రేస్ అండ్ జండర్ ఇన్ ద వర్క్స్ ఆఫ్ చిమమండ అడిచీ' అంశంపై పరిశోధన పూర్తి చేసి శ్రీదేవి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్టు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్ పాతబస్తీలోని హుస్సేని ఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అప్పియా చిన్నమ్మ, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## రాంగోపాల్ పేటలో ఉర్సు ఉత్సవాలు



చాదర్ సమర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ

బేగంపేట్, జూన్ 23: రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బోట్స్ క్లబ్ దర్గా రోజాతుల్ అష్ఫియా కబరిస్తాన్‌లో 177వ ఉర్సు ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ షరీఫ్ హజ్రత్ సయ్యద్ షా సూఫీ ఉర్సు ఉత్సవాల్లో రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణశ్రీనివాస్ గౌడ్ పాల్గొని చాదర్ అందజేశారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. దీంతోపాటు రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో ఆశిర్ఖానా బస్తీలో నిర్వహించిన ఉత్సవాల్లో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజిత్, ఆరున్ భాయ్, యాకూబ్, రఫీ, అశ్వత్ సయ్యద్ నూర్, అశ్వియ సూపి తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రా సంస్కృతిని దిగజారనీయొద్దు

చిక్కడపల్లి, జూన్ 23: హిజ్రా సంస్కృతి దిగజారేవిధంగా హిజ్రా కమ్యూనిటీ ప్రవర్తించకూడదని, శుభకార్యాల్లో అసభ్యకర ప్రవర్తన మానుకోవాలని ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ నాయకులు హెచ్చరించారు. సోమవారం సుందరయ్య విజ్ఞాని కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆలిండియా ట్రాన్స్ జెండర్ హక్కుల యాక్టివిస్ట్ రచన ముద్రబోయిన మాట్లాడుతూ పెరుగుతున్న హిజ్రా జనాభాకు తగినన్ని కనీస వసతులు తెలంగాణ ప్రభుత్వం నేటికీ కల్పించలేదని అన్నారు. ఇండ్లు లేక, ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. హిజ్రాలు అంటే అడుక్కోవడమేనా అని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషుల్లా తమను గుర్తించాలన్నారు. తెలంగాణ ట్రాన్స్ జెండర్, హిజ్రా అసోసియేషన్ నాయకురాలు మోనాలిసా మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ హిజ్రా అండ్ ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ నాయకురాలు ఆర్.జాస్మిన్ జి.గంగ, సోనీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 'ఒలింపిక్ డే రన్ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది'

బొల్లారం, జూన్ 23: అంతర్జాతీయ ఒలింపిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఒలింపిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్‌నాయక్, అథ్లెటిక్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఒలింపిక్స్ జ్యోతి వెలిగించి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఒలింపిక్ డే రన్ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సుధాకర్, ప్రభుకుమార్, సాయిబాబా, సత్యనారాయణ, జయరాజ్, జగదీష్, యువసేన సభ్యులు వరప్రసాద్, ముఖేష్ యాదవ్, పవన్, శశి, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆలయ స్లాబ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

బొల్లారం, జూన్ 23: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సిఖ్ విలేజ్, శ్రీరామ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సిద్ధి వినాయక ఆలయ నిర్మాణ స్లాబ్ పనులకు సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తన సొంత నిధులతో బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజెల్లి, శ్రీరామ్, యాదగిరి, హనుమంత్, రాజు, శ్రీకాంత్, వెంకట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, జూన్ 23: ఆర్టీసీలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, వారి హక్కులను కాపాడాలని యాజమాన్యానికి ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో జరగనున్న సంఘం 8వ వార్షికోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం విజ్ఞాన కేంద్రం ఆవరణలో నాయకులు ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి నిరంజన్, హైదరాబాద్ జోనల్ గౌరవ అధ్యక్షుడు పవన్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సంస్థలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలను ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా యాజమాన్యం చేపట్టాలని డిమాండ్ చేశారు. 8వ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరు కానున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ బలోపేతానికి సమష్టి కృషి



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువ నాయకుడు రామేశ్వర్‌గౌడ్

అడ్డగుట్ట, జూన్ 23: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ ఒక్కతాటిపైకి వచ్చి సమష్టిగా కృషి చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు రామేశ్వర్‌గౌడ్ సూచించారు. సోమవారం తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కమధు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామేశ్వర్‌గౌడ్ పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరు బీఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. రానున్న రోజులన్నీ మంచి రోజులే అని బీఆర్ఎస్ పార్టీశ్రేణులు ఏ మాత్రం కూడా అసహనానికి గురికాకుండా పార్టీ కోసం సమష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు. పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఎల్లప్పుడు అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఇస్మాయిల్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నక్క మధు, లింగాని శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, వసంత, ఎల్లయ్య, నర్సింగ్, రమేష్, తల్వార్ మహేందర్, రామప్పచారి పాల్గొన్నారు.

## అమెరికాది సామ్రాజ్యవాద దురాక్రమణ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సూర్యం, ఎస్ఎల్ పద్మ, తదితరులు

ముషీరాబాద్, జూన్ 23: ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా సంయుక్తంగా చేస్తున్న దాడిని ఆపాలని, అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ, దురహంకారంతో బాంబర్లతో దాడి చేయడం దుర్మార్గమైనదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర నూతన రాష్ట్ర అధ్యక్షుడు కె.సూర్యం, కార్యదర్శి ఎస్ఎల్ పద్మ అన్నారు. దాడులను తక్షణమే ఆపాలని, యుద్ధం వల్ల కార్మికులు నష్టపోకుండా చూడాలని కోరారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర నూతన కమిటీని విద్యానగర్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కె.సూర్యం, కార్యదర్శిగా ఎస్ఎల్ పద్మ ఎంపిక అయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్, ఎం.హన్మేష్, జీ.రామయ్య, కే.రాజన్న, సీ.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకన్న, ముత్తన్న, వి.ప్రవీణ్, అరుణ్‌కుమార్, యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్‌లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూర్యం, పద్మ మాట్లాడుతూ అమెరికా ప్రోద్బలంతోనే ఇజ్రాయిల్ గాజాలో నరమేధం సృష్టించిందని విమర్శించారు. అంతేగాకుండా ఇరాన్‌పై దాడి చేస్తూ ఆ దేశ హక్కులను కాలరస్తుందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మహాసభల్లో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించామని తెలిపారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడాన్ని, కార్మికుల కనీస ప్రయోజనాలు కల్పించే చట్టాలను రద్దు చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, పని గంటల పెంపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, సహాయ కార్యదర్శులు, ఎం.ముత్తెన్న, ఎం.వెంకన్న జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేశ్వర్, మల్లేష్, కిరణ్, రవి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట జూన్ 23: డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అధికారులకు సూచించారు. విజయపురికాలనీలో జరుగుతున్న నాలా అభివృద్ధి పనులను శనివారం ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సదజా, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల స్వీకరణ...

బోనాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ నిర్వాహకుల నుంచి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు శనివారం మెట్టుగూడ కార్పొరేటర్ సునీత దరఖాస్తులను స్వీకరించారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT:: MAHABUBNAGAR**
**I.A. No. 131 of 2023 In O.S. No. 89 of 2022**

Between:
A.C. Sudheer Kumar ...*Petitioner/ Plaintiff*
And
G.Sudarshan Died., LRs and others ...*Respondents/Defendants/ Proposed Defendant No. 3*

To, **NOTICE**
Gunda Venkata Ramana S/o Late G.Sudarshan, aged major, Occ: Business, R/o Plot No. 401, Road No. 6, Rohit Towers, Vidyanagar, Hyderabad, Telangana 500 044.
...*Respondent / Proposed Defendant No. 3*

Take notice that the above **I.A.No. 131/2023 in O.S. No. 89/2022** filed against you and other respondents and it is posted on **10-07-2025** for your appearance, in person or through an advocate, in case if you failed to appear before this Hon'ble Court on **10-07-2025 at 10:30 AM,** the petition will be decided on merits.
"By the order of the Court"

**T. VENKATARAMA SHARMA,** Advocate
**Mahabubnagar.**
**Cell No. 9440360926**